సత్కథా సంపుటి

నీలంరాజు లక్ష్మీప్రసాద్



# మూడు ముద్రణాలు

# మూడు ముద్రణలు

(సత్కథా సంపుటి)

నీలంరాజు లక్ష్మీప్రసాద్

**మూడు ముద్రణలు** **(సత్కథా సంపుటి)**

© నీలంరాజు లక్ష్మీప్రసాద్

సంవత్సరం : 2009

కవర్‌పేజి : అన్వర్

**వెల : 80/-**

***కాపీలకు :***
విశాలాంధ్ర పబ్లిషర్స్
నవోదయ బుక్ హౌస్

అడ్రసు :
**నీలంరాజు లక్ష్మీప్రసాద్**
91/3 ఆర్.టి., విజయనగర్ కాలనీ,
హైదరాబాద్-500 057.
ఫోన్ : 23346115

ముద్రణ :
**అనుపమ ప్రింటర్స్**
గ్రీన్‌వ్యూ, 126, శాంతినగర్,
హైదరాబాద్-28.
ఫోన్ : 23391364, 23304194

మా మామగారు స్వర్గీయ శ్రీ తన్నీరు కృష్ణమూర్తిగారు, వారి సతీమణి శ్రీమతి సీతారావమ్మ స్వాతంత్ర్య సమరయోధులుగా కారాగార శిక్ష ననుభవించారు.

వారి పేరిట గుంటూరు జిల్లాలో విద్యాలయాలు, పేదలకు గృహ సముదాయలు స్థాపించడానికి వారి జ్యేష్ఠ కుమారుడు డాక్టర్ తన్నీరు రామలింగేశ్వరరావు, ఆయన సతీమణి సూసన్‌గార్లు, ఇప్పటికే చాలా కృషిసల్పివున్నారు. ఇప్పుడు ప్రచురిస్తున్న ఈ పుస్తకానికి కూడా వారి ధన సహాయమే అందుకోడమైనది; కృతజ్ఞులము.

**నీలంరాజు లక్ష్మీప్రసాద్**

## మూడు ముద్రణలు

ఈ పుస్తకంలో ప్రచురించిన కథలు కొన్ని ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక లోనివి, మరికొన్ని నేడు ప్రచురణ విరమించిన "ఉదయం", ఆంధ్రపత్రిక, డైలీలోనివి. తత్సంబంధ పత్రికల సంపాదకులకు యాజమాన్యానికి కృతజ్ఞతలు

# విషయసూచిక


| | |
|---|---|
| మూడు ముద్రణలు | 1 |
| స్వర్గనరకాలు | 3 |
| అసలు సన్యాసి | 4 |
| ఆలోచన | 5 |
| శరణాగతి | 7 |
| మనిషి ధర్మం - ప్రకృతి ధర్మం | 9 |
| అసహాయులను ఆదుకునేవారు కరవైతే!? | 11 |
| ఊహ నిజం కాదు | 13 |
| దివ్య సౌందర్యం | 15 |
| శ్రద్ధ సత్యం మీదనే | 17 |
| సన్యాసి జీవిత గాంభీర్యం | 19 |
| కరుణకున్న శక్తి | 21 |
| మృతి వంటి స్థితి | 23 |
| గ్రంథ పాండిత్యం | 25 |
| తెలియక చేసిన పాపం | 27 |
| తపస్వి : దాన శీలి | 29 |
| హృదయారాధన : పెదవుల ప్రార్థన | 31 |
| సేవా ధర్మం | 33 |
| మనసు కోమలత్వం | 35 |
| దైవోన్మాదం | 37 |
| మేలుకొలిన మనిషి | 39 |
| అమ్మ జూపిన పుస్తకం | 41 |
| దేవునియెడల కృతజ్ఞత | 43 |
| కలహ ప్రియత్వం | 45 |
| పరహితుడు | 47 |
| అన్నదమ్ముల ఆదరం | 49 |
| దేవుడి ఉనికి | 51 |
| స్వేచ్ఛాగీతం | 53 |
| పనిమంతుణ్ణి ఆపేవారెవరు? | 55 |

| | |
|---|---|
| పండితులు : పత్తేదార్లు | 58 |
| రాళ్లుచేక్కే మనిషి | 60 |
| ప్రేమకానుక | 62 |
| బాగుపడేరోజు | 64 |
| హృదయజ్ఞానం | 67 |
| ముందుచూపు | 70 |
| దృష్టిలోపం | 72 |
| మంత్రదండం | 75 |
| ఏడ్గురు రాజులు | 78 |
| ఏది అద్భుతం | 80 |
| ప్రచ్ఛన్న సాధువు | 82 |
| చెట్టు సాక్ష్యం | 84 |
| సెకండ్ హాండ్ మనుష్యులు | 86 |
| సంపూర్ణ విశ్వాసం | 88 |
| పరాధీనమైన మనస్సు | 90 |
| కర్మానుభవం | 92 |
| జ్ఞాపకాల బరువు | 94 |
| నీయందెకలదోయి | 96 |
| దేవుడితో ముఖాముఖి | 98 |
| మిడిమిడి జ్ఞానం | 100 |
| దైవప్రేరణ | 102 |
| హృదయకవాటాలు | 104 |
| శుష్కపాండిత్యం | 106 |
| భిక్షుక ప్రవృత్తి | 108 |
| దేవుడి పనిముట్లు | 110 |
| నిరూపమాన త్యాగం | 113 |
| దేవుడు చేసిన న్యాయం | 115 |
| మనశ్శాంతి : విశ్వశాంతి | 117 |
| సిద్ధాంతం : ఆచరణ | 119 |
| నిజాములో మొదటి రైలు | 121 |
| సన్నిహిత సేవకులు | 123 |
| పిడికెడు మెతుకులు : గుప్పెడు నాణాలు | 125 |
| బంధాలు, సంబంధాలు | 128 |

# మూడు ముద్రణలు

అప్పటికి చైనీస్ భాషలో మాత్రమే లభ్యమవుతున్న కొన్ని ఆధ్యాత్మిక ధర్మ సూత్రాలను జపనీస్ భాషలో ఏడు వేల కాపీలు ముద్రింపజేయాలనే సత్సంకల్పం కల్గింది, జెన్ విద్యార్థి టెట్సుగెన్‌కు. అతడు స్వయంగా ధనవంతుడు కాదు. కానీ ఈ బృహత్ పథకాన్ని కర్తవ్యంగా భావించాడు. జపాన్ దేశపు ఈ కొస నుండి ఆ కొస వరకూ తిరుగుతూ విరాళాలు పోగు చేయనారంభించాడు. భాగ్యవంతులు కొందరు నూరు బంగారు నాణాలు కూడా ఇచ్చారు. సామాన్యులూ, పేదలూ ఈ పుణ్యకార్యానికిగాను తాము దాచుకున్న మొత్తం కొద్దిదే అయినప్పటికీ, ఉన్నదంతా ఇచ్చారు; టెట్సుగెన్ మాత్రం అందరికీ తన హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తుండేవాడు.

పదేళ్ళపాటు ఈ విధంగా అనేక ఒడిదొడుకులకోర్చి సమకూర్చిన ధనంతో ఇక పని మొదలెడదాం అనుకుంటుండగా, జపాన్‌లోని యుజీ నది అకస్మాత్తుగా ఉప్పొంగి అనేక తీర గ్రామాలను నేలమట్టం చేసింది. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. క్షామం విలయ తాండవం చేసింది. టెట్సుగెన్, వారి దుఃఖం చూడలేకపోయాడు. ఎంతో ముచ్చటపడి తన జీవిత ధ్యేయంగా మనసున పెట్టుకున్న పథకానికిగాను వసూలు చేసిన సొమ్మునంతా కాస్తయినా మిగల్చకుండా ఆ దీనులను, అన్నార్తులను రక్షించడానికి వెచ్చించేశాడు.

ఇంత జరిగిన తర్వాత కూడా ఏ మాత్రం నిరుత్సాహం చెందక, తన పవిత్ర పథకానికి పునరంకితమై మళ్ళీ దేశాటన, భిక్షాటన ప్రారంభించాడు. ఏళ్ళ తరబడి పోగు చేస్తే కానీ తగినంత ధనం సమకూరలేదు. కానీ టెట్సుగెన్ ఏముహూర్తాన ఆ పథకాన్ని తలపెట్టాడో గానీ, ఈ సారికూడా అది వెనుకబడింది. తీరా పని ప్రారంభించే సమయానికి దేశంలో పెద్ద అంటువ్యాధి ఒకటి ప్రబలి అనేకులు వ్యాధిగ్రస్తులయ్యారు, కొందరు మరణించారు. వారిని ఆదుకోడానికి టెట్సుగెన్ మళ్ళీ తన దగ్గరున్నదంతా ఇచ్చేశాడు.

రెండు మార్లు విఫలుడైనా టెట్సుగెన్ తన పట్టువీడలేదు. తనను తానే పురికొల్పుకొని, మళ్ళీ బయలుదేరి దేశమంతా తిరిగి ఇరవై ఏళ్ళ అనంతరం వసూలు చేసిన ధనంతో తిరిగి వచ్చాడు. వృద్ధాప్యంలో తాను ఆశించిన ఏడువేల కాపీలను ముద్రింపించాడు. ఆ సూత్రాల మొదటి ప్రచురణకు సంబంధించిన అచ్చు బ్లాకు క్యోటో

నగరంలోని ఒబాకూ ఆశ్రమంలో ప్రదర్శిస్తుంటారట. అయితే టెట్సుగెన్ మీద ఉన్న ప్రేమాదరాలకొద్దీ జపనీస్ తల్లి దండ్రులు తమ పిల్లలకు అతణ్ణి గురించి చెప్పేటప్పుడు "నిజానికి టెట్సుగెన్ ధర్మసూత్రాలను ముమ్మారు ముద్రింపించాడు. ఇప్పుడు మన కళ్ళ ఎదుట కనిపించే ఈ ముద్రణ కన్నా, ఆ మొదటి రెండు ముద్రణలూ మనకగుపించనివైనప్పటికీ, ఎంతో శ్రేష్ఠమైనవి" అంటుంటారు.

ధర్మకార్యాలు ఏ రూపమైనా ధరించవచ్చు. మనిషి హృదయం ముందు సంపూర్ణంగా ధర్మంతో నిండాలి. అటు తర్వాత ఆ హృదయం ఏ కర్మను ఆచరించినా అది పవిత్రంగానే రూపాంతరం చెందుతుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1282**

* * *